
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజ్‌గిరి । గురువారం 09-04-2026
Medchal - Malkajgiri । Thursday 09-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 312
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 312 । Pages : 8 । ₹: 5



6 లో



సమాజాభివృద్ధికి చేసే కార్యక్రమాలను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# ఖర్చుగా కాదు..
## సామాజిక బాధ్యతగా చూడండి..

- సీఎస్ఆర్ నిధుల వినియోగం పై సీఎం కీలక సూచన!

జయభేరి, హైదరాబాద్ :

ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని ముఖ్యమంత్రి అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్న క్రమంలో తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని కోరారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున దీని కోసమే తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించామని ముఖ్యమంత్రి తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆ అధికారితో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సూచించారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్

...మిగతాది 2 లో

## మనోభావాలను దెబ్బతీయడం
# నా ఉద్దేశం కాదు



- వివాదాస్పద వ్యాఖ్యల పై ఖర్గే క్షమాపణలు

జయభేరి, న్యూఢిల్లీ:

గుజరాత్ ప్రజల గురించి తాను చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షమాపణలు చెప్పారు. “గుజరాత్ ప్రజల పట్ల నాకు ఎప్పుడూ అత్యంత గౌరవం ఉంది, ఎప్పటికీ ఉంటుంది. వారి మనోభావాలను దెబ్బ తీయడం నా ఉద్దేశం కాదు” అని అన్నారు. కేరళలోని ఇడుక్కి జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, గుజరాత్‌లోని నిరక్షరాస్యుల వలె కాకుండా, రాష్ట్ర ప్రజలు విద్యావంతులు, తెలివైనవారని, వారిని తప్పుదోవ పట్టించలేరని అన్నారు. ఆయన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. దీంతో మల్లిఖార్జున ఖర్గే వివరణ ఇచ్చుకున్నారు. గుజరాత్ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. బీజేపీ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్, ఖర్గే ప్రకటనతో రాహుల్ గాంధీ ఏకీభవిస్తున్నారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి కించిత్ ఇంగితజ్ఞానం ఉంటే, ఆయన ఆ వ్యాఖ్య నుండి తనను తాను దూరం చేసుకోవాలి, దానిని ఖండించాలి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లిఖార్జున ఖర్గే నేడు నిర్వహిస్తున్న పదవిని గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్, సోనియా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, చివరికి రాహుల్ గాంధీ వంటి నాయకులు కూడా నిర్వహించారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. ఇంతటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఎలాంటి భాషను ఉపయోగిస్తున్నారు? ఖర్గే వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయంటూ ఖండించారు. వివాదం ముదిరిపోతుండటాన్ని చూసి, మల్లిఖార్జున ఖర్గే బుధవారం (ఏప్రిల్ 08) క్షమాపణ చెప్పారు. “కేరళలో ఇటీవల చేసిన ఎన్నికల ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నారు. అయినప్పటికీ, నేను బాధ్యతాయుతంగా విచారం వ్యక్తం చేస్తున్నాను. గుజరాత్ ప్రజల పట్ల నాకు ఎల్లప్పుడూ అత్యంత గౌరవం ఉంది, ఎప్పటికీ ఉంటుంది. వారి మనోభావాలను దెబ్బతీయడం నా ఉద్దేశం ఎప్పుడూ కాదు.” అంటూ వారికి క్షమాపణలు చెప్పారు.



# బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి

- పార్టీలోకి స్వయంగా ఆహ్వానించనున్న కేటీఆర్, హరీష్ రావు!

జయభేరి, హైదరాబాద్ :

శ్రీపరాభవ నామ సంవత్సరంలో పరాభవం జరగని పార్టీలోకి వెళ్తానన్న జీవన్ రెడ్డి, బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జీవన్ రెడ్డిని స్వయంగా కలిసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాలని కేటీఆర్, హరీష్ రావు. కాంగ్రెస్‌లో తనకు గౌరవం ఇవ్వడం లేదని.. తన సీనియార్టీని గుర్తించడం లేదని ఆ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి కారెక్కేందుకు సిద్ధమవుతున్నారు. జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. తాజా రాజకీయాలపై చర్చించారు. గురువారం (ఏప్రిల్ 09) కరీంనగర్ పర్యటన అనంతరం జగిత్యాల వెళ్లి జీవన్ రెడ్డితో భేటీ కానున్నారు. కేటీఆర్ తోపాటు మంత్రి హరీష్ రావు జీవన్‌రెడ్డి సమావేశమై, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.

ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో జీవన్ రెడ్డి టచ్‌లో ఉన్నారు. ఒక దఫా ప్రాథమిక చర్చలు కూడా ముగిసినట్లు జీవన్ రెడ్డి అనుచరులు చెబుతున్నారు. జీవన్ రెడ్డికి పార్టీలో కీలక పదవి.. ఆయన కోడలికి జగిత్యాల టికెట్ లాంటి అంశాలను చర్చించినట్టు తెలుస్తోంది. జీవన్ రెడ్డి సీనియార్టీకి తగిన పదవితో పాటు వచ్చే ఎన్నికల్లో ఆయన కోరిన వారికి ఎమ్మెల్యే టికెట్


...మిగతాది 2 లో

## కరీంనగర్ లో బీఆర్ఎస్ ప్లీనరి

2 లో

# కాళేశ్వరం అవినీతిపై 22న తీర్పు

- ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపై విచారణ
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ వీడలేదు
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం



జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 8 :

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతి కేసు విచారణలో హైకోర్టు తీర్పు మరింత ఉత్కంఠ రేపుతోంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై చేపట్టిన విచారణను ముగించిన హైకోర్టు.. తీర్పును ఈనెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం

...మిగతాది 2 లో

# 22ఎ నుంచి ఇనాం భూముల తొలగింపు

- వచ్చే మార్చి నాటికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ
- రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

జయభేరి, అమరావతి :

రాష్ట్రంలోని 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఎ నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖపై సమీక్షా సమావేశాన్ని ఆయన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం ఈ విషయం తెలిపారు. ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించనున్నారు. దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2019లో సర్వీస్ ఇనాం భూములకు సంబంధించి నాడు ఆర్డినెన్స్ జారీ చేసినప్పటికీ, తరువాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్డినెన్స్ మరుగున పడిందన్నారు. రాష్ట్రం లో వచ్చే ఏడాది



మార్చి నాటికి రీ సర్వే (2.0)ను పూర్తి చేసి 1.12 కోట్ల కొత్త పట్టా దారు పాసు పుస్తకాలను రైతులకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం రీ సర్వే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాలు సృష్టించిందన్నారు. రీ సర్వే 2.0లో భాగంగా ఇప్పటికి 6,976 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా, వీటితో 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందన్నారు. సర్వే పూర్తయిన మిగిలిన 1,259 గ్రామాలకు సంబంధించి 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వేతో పాటు, పాసు పుస్తకాల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. దీని కోసం నెలవారీ లక్ష్యాలను సిద్ధం చేసుకుని కార్యాచరణ

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఖర్చుగా కాదు..

రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్య, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షాయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా గ్రూప్ నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రుల గ్రూప్ నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, NAADAM ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై 22న తీర్పు

ప్రాజెక్టులో అవతకవకలు జరిగాయంటూ గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన ప్రస్తుత ప్రభుత్వం.. విచారణకు కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ రిపోర్టుపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును వెలువరించనుంది. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన.. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ..తీర్పును వాయిదా వేసింది. ఈనెల 22వ తేదీన తుది తీర్పును వెలువరించనున్నట్లు తెలిపింది. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ వీడలేదు. ఈ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు బుధవారం తీర్పును వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం..వాటి నిర్వహణలో జరిగిన అవకతవకలు జరిగాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేయగా.. వాటిపై నేటితో వాదనలు ముగిశాయి. ఈ క్రమంలోనే ఈ నెల 22వ తేదీన తుది తీర్పు వెలువరించనున్నట్లు హైకోర్టు తేల్చి చెప్పింది. 2024 మార్చి 14వ తేదీన జీవో నంబర్ 6ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి సహా పలువురు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియలో రూల్స్‌ను ఉల్లంఘించారంటూ పిటిషనర్లు వ్యాఖ్యానించారు. తమపై అభియోగాలు మోపే ముందు.. తమ వైపు నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ.. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సాగుతోందని హైకోర్టుకు తెలిపారు. అయితే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే తన రిపోర్టును తయారు చేసిందని సర్కార్ హైకోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి.. రూల్స్ ప్రకారమే ముందుకు వెళ్తున్నామని.. అందుకే కమిషన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం.. అటు ప్రభుత్వం తరపు వాదనలు, ఇటు పిటిషనర్ల తరఫు వాదనలను సుదీర్ఘంగా విన్న అనంతరం.. ఇవాళ ఇవ్వాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈనెల 22వ తేదీన ఏం తీర్పు రానుంది అనేది రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే దానిపై ఉత్కంఠ వీడనుంది.

**కాళేశ్వరం, దేవాదుల మోటార్లను పాడు చేస్తున్నారా? హరీశ్‌రావు లేఖ**

ప్రతిష్ఠాత్మక కాళేశ్వరంతో పాటు దేవాదుల ప్రాజెక్టుల మోటార్లను కాంగ్రెస్ ప్రభుత్వం పాడుచేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడం వల్ల వాటి పనితీరు దెబ్బతింటుందని, కనీసం అవగాహన లేదా అంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టులకు సంబంధించిన భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఆన్ ఆఫ్ చేసి అశాస్త్రీయంగా వర్క్ చేస్తున్నారని హరీష్‌రావు విమర్శించారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంపల్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని.. వీటిని గత తమ ప్రభుత్వంపై నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని లేఖలో ప్రశ్నించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యంగా భావించాలా ? లేక ఉద్దేశపూర్వకంగానే జరుగుతున్న కుట్రనా? అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసి ఉంటాయి. కానీ వాటిని పదే పదే ఆన్ చేయడం, ఆఫ్ చేయడం చేస్తే తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులపై రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు సరిగ్గా లేదన్నారు. మోటార్లను ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా ఆన్ ఆఫ్ చేయాలని సూచించారు.

## 22ఎ నుంచి ఇనాం భూముల..

అమలు చేయాలన్నారు. జూలై తరువాత మార్చి లోపు 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. తప్పులకు ఆస్కారం లేకుండా పాసు పుస్తకాలివ్వాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో 2016కు మందు ఏదైనా ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీంతో దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని, నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ కింద 13.59 లక్షల ఎకరాల భూమి ఉండగా, ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాలపై భూ యజమానులకు త్వరలో పూర్తిగా యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రతీ రెవెన్యూ రికార్డును డిజిటలైజ్ చేయాలని, భూ యజమానికి మొబైల్‌కి సాఫ్ట్ కాపీ పంపించాలని సూచించారు. ఈ కేవైసీ అనంతరం రికార్డులను బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రపర్చాలని ఆదేశించారు. భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి రికార్డ్ లాకింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించా లన్నారు. దీంతో యజమానికి తెలియకుండా రిజిస్ట్రేషన్ సాధ్యం కాదని తెలిపారు. ప్రజల భూములకు రికార్డ్ లాకింగ్ రక్షణ కవచంగా ఉంటుం దన్నారు. సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, మంత్రి అనగాని సత్య ప్రసాద్, సీసీఎల్ఎ జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి

ఇచ్చేందుకు బీఆర్ఎస్ అంగీకరించిందన్న టాక్ వినిపిస్తోంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో విభేదాల కారణంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసహనంతో ఉన్నారు జీవన్ రెడ్డి. కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పాక తన అనుచరులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. కొంత మంది అనుచరులు బీజేపీ వైపు వెళ్దామని సలహా ఇచ్చినప్పటికీ తనకున్న ముస్లిం అనుచరులు, మైనార్టీ ఓటు బ్యాంక్ దృష్ట్యా జీవన్ రెడ్డి బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్‌రావులతో చర్చల అనంతరం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే తేదీ ఖరారు కానుంది.

# హస్తినకు దీదీ..



ఈ దేశంలో మహిళా ప్రధానమంత్రిగా ఏకైక నాయకురాలు శ్ ఇందిరా గాంధీ ఉండేవారు. ఆమె ఐరన్ లేడీగా బలమైన ముద్ర వేసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మమతా బెనర్జీ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆమెను ఎలాగైనా అధికారంలో నుంచి దించి కాషాయపు జెండా ఎగరేయాలని బీజేపీ ప్రతి వ్యూహాలతో ప్రయత్నాలు చేస్తోంది1966 నుంచి 1977 దాకా ఏకంగా 11 ఏళ్ళ పాటు కంటిన్యూస్ గా దేశాన్ని పాలించిన ఇందిర బలమైన నాయకురాలిగా జాతీయంగా అంతర్జాతీయంగా ఎదిగారు. ఇక 1980 నుంచి 1984లో మరణించేంతవరకు మరో అయిదేళ్ల పాటు ప్రధానిగా పాలించారు. మొత్తంగా 16 ఏళ్ల పాటు దేశాన్ని ఇందిరాగాంధీ ఏలారు. ఆమె తరువాత మరో మహిళ ఈ దేశంలో ప్రధాని పీఠం ఎక్కలేదు. అయితే ఇపుడు ఒక మహిళా నేత పేరు ఈ పదవి కోసం గట్టిగా వినిపిస్తోంది. ఆమె ఎవరో కాదు బెంగాల్ ప్రజల చేత దీదీ అని పిలిపించుకుని ముమ్మారు పశ్చిన బెంగాల్ కి ముఖ్యమంత్రిగా పనిచేసి వరుసగా నాలుగవ సారి గెలిచి రికార్డు బద్ధలు కొట్టాలని చూస్తున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ. బెంగాల్ లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత అభిషేక్ బెనర్జీ ఒక సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. కోల్‌కటా మీదకు వస్తామని ఇళ్లలో దాడి చేస్తామని పాక్ పాలకులు అంటున్నారని కానీ తామే పాకిస్తాన్ మీదకు వెళ్ళి వారి సంగతి తేలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. మమతా బెనర్జీ ఇండియా కూటమి తరఫున కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇది తప్పకుండా జరుగుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు.

దీనిని బట్టి చూసిన వారు మమత ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా ముందుకు వస్తున్నారా అన్న చర్చిస్తున్నారు.మూడు సార్లు బెంగాల్ సీఎం గా ఉన్న మమత 2026 ఎన్నికల్లో కనుక గెలిస్తే 2029 నాటికి ఆమె జాతీయ రాజకీయాల్లోకి వస్తారు అన్న చర్చ సాగుతోంది. మమత చూపు అపుడు ఢిల్లీ మీదనే ఉంటుందని అంటున్నారు. ఆ మాటకు వస్తే చాలా కాలంగా మమత జాతీయ రాజకీయల మీద ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీగా ఉంది. ఆ తరువాత తృణమూల్ కాంగ్రెస్ ఉంటుంది.

అందులో మరో బలమైన పార్టీగా డీఎంకే ఉన్నా కూడా సీనియారిటీ అనుభవం అన్నీ కలసి మమత ఇండియా కూటమి నాయకత్వాన్ని కోరుకుంటారు అని అంటున్నారు. బెంగాల్ లో విజయం తరువాత ఆమె ఇండియా కూటమి బాధ్యతలు తీసుకుని మోడీ సర్కార్ మీద గట్టిగా పోరాడుతారు అని అంటున్న ఇక మహిళా రిజర్వేషన్ అన్నది 2029 ఎన్నికల్లో గెలిచేందుకు తమ పార్టీకి ట్రంప్ కార్డు అవుతుందని బీజేపీ భావిస్తోంది కానీ అదే సమయంలో దేశంలో లోక్ సభ సీట్లు 840 దాకా పెరిగితే మాత్రం అందులో మూడవ వంతు మహిళా ఎంపీలే ఉంటారు అన్నది మరచిపోరారు. అలా లెక్క తీస్తే 280 దాకా ఎంపీ సీట్లు మహిళలకు దఖలు పడతాయి. దాంతో మహిళలు కూడా ప్రధాని పీఠం మీద గురి పెట్టేందుకు అవకాశాలు అధికం అవుతాయని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా లీడ్ తీసుకుని బీజేపీ మీద పోరాటానికి మమత సిద్ధం అవుతారు అని అంటున్నారు. ఇండియా కూటమి నుంచి రేసులో : ఆ విధంగా డైనమిక్ లీడర్ షిప్ ని ఆమె ఇస్తారని తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. 292 సీట్లు ఉన్న పశ్చిమబెంగాల్‌లో మాట్రిజ్ ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పోటీ అంచనాలు అందనంతగా ఉంది. తాజా సర్వేలో పార్టీలే షేక్ అయ్యే అభిప్రాయాలు ప్రజలు చెప్పారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 43 శాతం ఓట్లతో 140 నుంచి 160 సీట్లను గెలుచుకోగలదు. ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీ 41 శాతం ఓట్లతో 130 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. రాష్ట్రంలోని ఇతర పార్టీలు 16 శాతం ఓట్లతో 8 నుంచి 16 సీట్లు గెలుచుకోగలవు. పశ్చిమ బెంగాల్‌లో 148 సీట్లు గెలుచుకున్న పార్టీ అధికారంలోకి వస్తుంది. ఈ అభిప్రాయ సేకరణలో టీఎంసీకి 2 శాతం స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తక్కువగా ఉండటంతో ఎన్నికల చిత్రం ఏ క్షణంలోనైనా మారిపోవచ్చు. మమత తరువాత కీలక హోదాలో పార్టీలో ఉన్న అభిషేక్ బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు అంటే మమత కచ్చితంగా కాబోయే ప్రధానిగా ఇండియా కూటమి నుంచి రేసులో ఉంటారు అన్నది స్పష్టం అవుతోంది. ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు ఉంటే ఇండియా కూటమి సారధ్యం ఆమెకు దక్కడం కూడా కష్టమేమీ కాదు, మొత్తానికి ఇవన్నీ ఆలోచించే అభిషేక్ బెనర్జీ ఈ కామెంట్స్ చేసి ఉంటారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.



# వయసు కేవలం అంకె మాత్రమే

**జయభేరి, భోపాల్, ఏప్రిల్ 8 :**

ప్రేమకు వయసుతో సంబంధం లేదని, మనసులు కలిస్తే చాలని మధ్యప్రదేశ్ హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. తనకంటే రెట్టింపు వయసున్న 40 ఏళ్ల వ్యక్తితో జీవించాలనుకున్న 19 ఏళ్ల యువతికి న్యాయస్థానం అండగా నిలిచింది. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తూ, సదరు యువతి తన ఇష్టానుసారం తనకు నచ్చిన భాగస్వామితో కలిసి ఉండే పూర్తి హక్కు కలిగి ఉందని కోర్టు కీలక తీర్పునిచ్చింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి, అదే ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడింది. వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉండటంతో యువతి కుటుంబ సభ్యులు ఈ బంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తన కుమార్తెను ఆ వ్యక్తి అపహరించి, మాయమాటలతో లొంగదీసుకున్నాడని ఆరోపిస్తూ యువతి తండ్రి కోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెకు రక్షణ కల్పించి, ఆమెను తన వద్దకు చేర్చాలని కోరుతూ హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, యువతిని ధర్మాసనం ముందు హాజరుపరచాలని ఆదేశించింది. కోర్టులో హాజరైన యువతి తన అభిప్రాయాన్ని ఎంతో స్పష్టంగా వెల్లడించింది. నేను మేజర్‌ని, నా నిర్ణయాలు నేను తీసుకోగలను. 40 ఏళ్ల ఆ వ్యక్తితో నేను స్వచ్ఛందంగానే సహజీవనం చేస్తున్నాను. నన్ను ఎవరూ బలవంతం చేయలేదు, నేను నా ఇష్ట ప్రకారమే అతనితో వెళ్లాను అని ఆమె ధీమాగా చెప్పడంతో కేసు మలుపు తిరిగింది. యువతి వాంగ్మూలాన్ని విన్న జస్టిస్ సునాయన దత్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికి తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు ఉంది. భాగస్వామి వయసు ఎంత అనేది ఇక్కడ ప్రధానం కాదు. ఒక వ్యక్తి మేజర్ అయినప్పుడు, ఆమె ఎవరితో జీవించాలో నిర్ణయించే అధికారం తల్లిదండ్రులకు కానీ, సమాజానికి కానీ ఉండదు అని పేర్కొంటూ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ తీర్పు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సామాజిక కట్టుబాట్లు, వయసు వ్యత్యాసాల కంటే వ్యక్తిగత స్వేచ్ఛ మరియు ప్రాథమిక హక్కులే అత్యున్నతమైనవని ఈ కేసు మరోసారి నిరూపించింది. ప్రస్తుతం ఆ యువతి తన భాగస్వామితో కలిసి సురక్షితంగా జీవించేందుకు హైకోర్టు పూర్తి అనుమతిని ఇచ్చింది.

# కరీంనగర్ లో బీఆర్ఎస్ ప్లీనరి




**జయభేరి, కరీంనగర్, ఏప్రిల్ 8 :**

కేసీఆర్ మాటలనే అస్త్రాలుగా వాడతారు. పదునైన తన డైలాగులతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తారు. తీరా చూస్తే ఆచరణలో అవి పెద్దగా ముందుకు సాగవని విమర్శలు ఉన్నాయి. దానికి ఉదాహరణలు కూడా ఉన్నాయి. కేసీఆర్ గత ఏడాది పార్టీ ప్లీనరీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కనుక చూస్తే తాను ఇక నుంచి జనంలో ఉంటాను అన్ బిగ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఈ రోజు నుంచి మీటింగుల మీద మీటింగులే, జనంలో ఉంటూ కాంగ్రెస్ సర్కార్ ని నిలదీస్తామని అన్నారు. కానీ ఆ తరువాత కేరాఫ్ ఫాం హౌస్ గానే కథ సాగింది. మళ్ళీ గత ఏడాది డిసెంబర్ నెలలో కేసీఆర్ మీడియా ముందుకు వచ్చరు. ఆయన మాట్లాడుతూ ఇక మీదట జనంలో ఉంటాం, కొత్త ఏడాది అంటీఅ 2026లో వరసగా అనేక జిల్లాలలో మీటింగ్స్ పెడతాం, ఇక సమరమే అని గర్జించారు. కానీ అది కూడా జరగలేదు. చూస్తూండగానే ఏడాది గడచిపోయింది. ఇక ఈసారి ప్లీనరీ ఎక్కడ అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో సాగుతోంది. అయితే ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో నిర్వహిస్తారు అని అంటున్నారు. దానికి కారణం ఉత్తర తెలంగాణాలో బీఆర్ఎస్ కారు జోరు తగ్గిది అన్న భావన ఉండడమే. 2023 ఎన్నికల్లో కూడా బలమైన ఈ ప్రాంతంలో సరిగా వర్క్ చేసుకోకపోవడం వల్ల దక్కాల్సిన సీట్లు కూడా దక్కలేదు అన్న భావనతో బీఆర్ ఎస్ పెద్దలు ఉన్నారుట. ఉద్యమ కాలం నుంచి కూడా తమకు అన్ని విధాలుగా కలిసి వచ్చి అచ్చి వచ్చిన ఉమ్మడి కరీంనగర్ లోనే ప్లీనరీ పెడితే అది మంచి ఊపు ఇస్తుందని ఆ మీదట రానున్న కాలమంతా బీఆర్ఎస్ కారు స్పీడ్ అందుకుంటుందని లెక్కలేస్తున్నారు అంతే కాదు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించే భారీ ప్లీనరీలోనే కాంగ్రెస్ కి రాజీనామా చేసి బయటకు వచ్చిన సీనియర్ నేత మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డిని కండువా కప్పి చేర్చుకుంటారు అని అంటున్నారు. ఆ విధంగా తమ బలం పెరిగింది అన్న సందేశాన్ని ఈ సభ సాక్షిగా ఇస్తారు అని అంటున్నారు. రాజకీయ అనుభవంలోనూ సీనియారిటీలోనూ కేసీఆర్ కి సమకాలీనుడు సరి జోడు అయిన జీవన్ రెడ్డి చేరికను కూడా ఒక సంబరంగా నిర్వహించి క్యాడర్ కి సందేశం ఇవ్వాలని చూస్తున్నారుట. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్లీనరీ తరువాత అయినా కేసీఆర్ జనంలోకి వస్తారా గట్టిగా మాట్లాడుతారా అన్న చర్చ సాగుతోంది. ఈ నెల 27న బీఆర్ఎస్ ప్లీనరీ ఉంది. ఆ సభలో కేసీఆర్ ఏమి మాట్లాడుతారు అన్నది కూడా అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే గత ప్లీనరీలో కేసీఆర్ ప్రసంగంలో పస లేదని సొంత కుమార్తె నాటి బీఆర్ ఎస్ మహిళా నాయకురాలు అయిన కవిత సంధించిన లేఖాస్త్రాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బీజేపీని విమర్శించడంలో పెద్దగా ఫోకస్ పెట్టలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మరి ఈసారి కేసీఆర్ ఏ అస్త్రాలను సిద్ధం చేసుకుని సభకు వస్తున్నారో చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే ప్రభుత్వ లక్ష్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- మదనాపురంలో విద్యార్థులకు టై, బెల్టు, షూస్ ల పంపిణీ

**జయభేరి, దేవరకద్ర :**



విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో బుధవారం మదనపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ లను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు.ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తు న్నారన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా 6 నుండి 10 పదవ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ తో పాటు టై, బెల్ట్ పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యాపరంగా ఎలాంటి సహకారం అయినా అందించేందుకు ఎల్లవేళలా తాను సిద్ధంగా ఉన్నానని జియంఆర్ అన్నారు. మన పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమర్రి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకువచ్చామని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేయలేనిది, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అనంతరం తిరుమలయ్య పల్లి గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభించి,రూ. 10 లక్షల నిధులతో వివో భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయవాది సరోజ్ రెడ్డి సుడిగాలి పర్యటన

- బాధితులకు సరోజ్ రెడ్డి ఆర్థిక సహాయం
- శుభకార్యాలకు హాజరు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో జరిగిన వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరు ఆశీర్వదించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని కూడా పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత కొన్ని రోజులుగా సరోజ్ రెడ్డి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఆయా గ్రామాల్లో జరిగిన పలు క్రీడా పోటీలకు హాజరై తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నారు. అలాగే ఆలయ నిర్మాణాలకు కూడా తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు పలువురు సరోజ్ రెడ్డి పనితీరును అభినందిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం రావులపల్లిలో బుధవారం మూస కళమ్మ, చిన్న ఆంజనేయులుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇల్లు మంజూరు చేసి, సొంతింటి కల ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు ముఖ్యమంత్రి కి వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామంలో సిసి కెమెరాలను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# అంగన్ వాడీలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**జయభేరి, యాదగిరిగుట్ట :**



అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహణ,అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు.అంగన్ వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని, ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్ వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతి రోజు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన,నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.



ఈ రోజు పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి,ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వా లని సిబ్బందికి సూచించారు. చిన్నారులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. రోజు వారీగా పిల్లలకు నిర్వహించే విద్యా,వినోద కార్యక్రమాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు. గర్భిణీలు,బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని,వారికి అవసరమైన పోషకాహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంగన్ వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,అంగన్ వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ హోమ్స్‌లో అభివృద్ధికి శ్రీకారం

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 8 :**

సమస్యల పరిష్కారంలో అధికారులతో కలిసి పనిచేస్తామని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మజీద్ పూర్ లో గల బాలాజీ హోమ్స్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వైస్ చైర్మన్ మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు సరసం వనజరెడ్డి, దశమంతరెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులను కాలనీ వాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



శామీర్ పేట మండల మాజీ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు కమటం కృష్ణారెడ్డి, మజీద్ పూర్ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి , మజీద్ పూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి బిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తునికి రమేష్, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, నర్సింగరావు, అలియాబాద్ మున్సిపల్ ఇంజనీర్ సనా, అలియాబాద్ మున్సిపల్ అధికారి వేణుగోపాల్, కాలనీ అధ్యక్షులు కే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కే దాస్, కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట ఆలయంలో ఎస్పీఎఫ్ సిబ్బంది స్వచ్ఛ భారత్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 09 :**

యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం ఎస్పిఎఫ్ సిబ్బంది కొండ పైనుండి వైకుంఠ ద్వారం మెట్ల దారి వరుకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీ లాక్రా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. భద్రత పరమైన చర్యలతో పాటు,భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్ స్పెక్టర్ శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సురక్షితంగా తరలించారు. ఈ స్వచ్ఛ భారత్ సేవలో ఎస్ఐ రవి,ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

- రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్న ఫైజాన్ అహ్మద్



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 8:**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్ జాం రవిలు కలిసి సందర్శించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అదేవిదంగా గర్భిణీ స్త్రీలతో కాసేపు మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక డ్రగ్ స్టోర్ రూమ్ మరియు ల్యాబరేటరీ రూమ్ లను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్స్ తో కాసేపు మాట్లాడారు. ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దమయంతి, ఆర్ ఓ హర్షద్, మేనేజర్ ఉష, ఆర్ ఐ లు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, శానిటేషన్ సూపర్ వైజర్ మోహన్ సింగ్, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం




**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 8:**

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ నివాసంలో మల్లన్న కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ లోని తన నివాసంలో జరిగిన ఈ వేడుకలకు పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్ , జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పోగుల నరసింహారెడ్డి , బొమ్మక్ కళ్యాణ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి , కట్ట మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్ మేకల మహేందర్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,మోత్కుల మల్లేష్ యాదవ్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మహ్మద్ అఫ్జల్ ఖాన్

- నూతన వధూవరులకు ఆశీర్వాదం



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 8:**

తూంకుంటలో లని మొగుళ్ళ రామకృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు, సీనియర్ ఉద్యమకారులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులు లక్ష్మి, వెంకటేష్ లను ఆశీర్వదించారు. నూతన దంపతులు కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీస్సులు అందించారు. ఈ వేడుకల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు పసుపుల నర్సింహా, మల్లేష్, మహ్మద్ ఇలియాస్, వలపు ఎల్లం, సత్యనారాయణ, వల్లపు యాదగిరి, పిట్ల బాలామణి పిట్ల మల్లేష్, పిట్ల రేణుక, పిట్ల నర్సింగ్ రావు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డికి వినతి పత్రం

- పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్8500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి
- ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని ఆలోచనను విరమించుకోవాలి
- సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగేటటువంటి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కి కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 8500 కోట్లను తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలని వినతి పత్రం అందజేయటం జరిగినది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు 8500 కోట్లు తక్షణమే విడుదల చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు విద్యార్థుల నుంచే ఫీజులను వసూలు చేయాలనే విషయం చెప్పడం, పేద విద్యార్థులకు చదువుకు దూరం చేసేటటువంటి పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేవలం ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదించేటటువంటి అడ్వకేట్ జనరల్, న్యాయవాదులు సరి అయిన వాదనలు ప్రభుత్వం తరపున వినిపించకపోవడం వల్లనే ఈ తప్పిదం జరిగినదని. ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఇప్పటికైనా హైకోర్టులో ఇంప్లీడు పిటిషన్ వేసి పేద విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు పేద ప్రజల విద్యార్థుల పక్షాన మాట్లాడి న్యాయం జరిగే విధంగా చేయాలని. ఇప్పటికే సుప్రీంకోర్టులో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని చాలా తీర్పులు వచ్చాయి. బీసీ ఎస్టీ ఎస్సీ విద్యార్థులు విద్యార్థులు చదువుకు దూరం కావద్దంటే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వము విరమించుకోవాలి. లేనియెడల పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు, అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, డబ్బేకార్ పెంటోజి, గిరి వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవ్, బుర్రి వెంకన్న, బొమ్మగాని శివ గౌడ్, చేరిపల్లి జయలక్ష్మి, పున్న భిక్షమయ్య , భీమగోని శివ గౌడ్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, లావుడియా భాష నాయక్, జిల్లా రాములు, యాదయ్య చారి, లలిత, రమణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 08 :

ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలను అన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సోముల వెంకటేశం అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ రుచిరా రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో మాతా సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. సందర్భంగా తల్లులందరినీ పరీక్షించి తగిన మందులు, ఆరోగ్య సమస్యలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి ఐరన్, క్యాల్షియం మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, ఎంపీహెచ్ఏ ఎం జానీ పాషా, ఆశావర్కర్ వరమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 08 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జహంగీర్ తన గొంతుకతో ప్రజలను చైతన్య పరచాలని, ఆయన పాటలు ఉద్యమానికి ఊపిరి పోసాయని కొనియాడారు. ప్రజా గాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, ప్రముఖ జర్నలిస్టు విరాహత్ అలీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, నాయకులు, భూక్య రవి నాయక్, గుంటి శ్రీశైలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యతపై మండల స్థాయి కమిటీ



జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత మరియు భూగర్భ పెంపే లక్ష్యంగా 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల పునరుద్ధన కొరకు పరవాడ మండలం నందు మండల అధికారులు చే మండల స్థాయి కమిటీ లు గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని బుధవారం పరవాడ మండల పరిషితే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీఓ రమేష్ నాయుడు తెలియజేసారు.ఈ కార్యక్రమంపై మండల స్పెషల్ ఆఫీసర్ కె రాజ్ కుమార్ ద్వారా ప్రణాళిక నడుస్తాయని వాటికి సంబదించిన కార్యాచరణపై సమావేశంలో చర్చ జరిగినట్టు మండల ఎంపీడీఓ తెలియజేసారు.ఈ సమావేశంలో మండల ఎంపీడీఓ రమేష్ నాయుడు మండల అధికారులు,నీటి పారుదలశాఖ అధికారులు,గ్రామ నీటి సంఘాల నాయుకులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ




జయభేరి, దేవరకొండ :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా గోడ పత్రికను మంగళవారం ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి కోఆర్డినేటర్ డాక్టర్ వి. మకట్లాల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదువుతూనే అప్రెంటిస్ కింద విద్యార్థులు అవకాశాలు పొందవచ్చని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్




జయభేరి, పరవాడ:

గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని ఎటువంటి లాభా పేక్ష లేకుండా పేద పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వండి పెడుతున్నారని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ అన్నారు. అటువంటి మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర బిజెపి ,రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు స్మార్ట్ కిచెన్ పేరుతో ఒకే చోట వండి స్కూళ్లకు క్యారేజీలు పంపాలని ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. విద్యాశాఖ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి పరవాడ విద్యాశాఖ అధికారి దివాకర్ రావుకి మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఈ స్మార్ట్ కిచెన్ల వలన వేలాది మంది వంట కార్మికులకు ఉపాధి పోతుందని గని శెట్టి అన్నారు.స్మార్ట్ కిచెన్ కి వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతి మండలంలో రెండు స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయాలని స్మార్ట్ కిచెన్లతో నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టిక ఆహారం అందుతుందని ప్రభుత్వం చెబుతున్న ప్రభుత్వం ఇచ్చే మెనూ చార్జీలు చాలకపోయినా పిల్లలకి వండి పెట్టాలని వేడివేడిగా ఆహారం అందిస్తూ సమయానికి బిల్లులు రాకపోయినా అప్పులు చేసి వండి పెడుతున్నా. సంవత్సరాలు తరబడి జీతాలు పెరగలేదు, అయినా మధ్యాహ్నం భోజన పథకాన్ని నిర్వహిస్తున్నా.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని, ప్రైవేట్ పరం చేయాలని స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేస్తున్నాయిని అన్నారు. ఒక్కొక్క స్మార్ట్ కిచెన్కి ప్రభుత్వమే స్థలం ఇస్తుందని నిర్మాణానికి 55 లక్షలు ఖర్చు చేస్తుందని వంట కార్మికుల ఉపాధి రక్షణ కోసం స్మార్ట్ కిచెన్ కు వ్యతిరేకంగా అందరం ఐక్యంగా పోరాడాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం సిఐటియు పరవాడ మండల కార్యదర్శి కే విమల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పి మాణిక్యం,మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సంఘం నాయకులు దేవుడమ్మ, వరలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పరారిలో ఉన్న చిట్ ఫండ్ వ్యాపారిని అరెస్టు చేసిన పోలీసులు

జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ చిట్ ఫండ్ / డిపాజిట్ మోసం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఫిర్యాదుదారు మొలిచర్ల చిన్నమ్ములు ఫిర్యాదు మేరకు మార్చి 28 2026 తేదీన మోసం (చీటింగ్) మరియు అనధికారిక డిపాజిట్లు సేకరణకు సంబంధించి బడ్స్ చట్టం కింద కేసు నమోదు చేసిన దర్యాప్తులో భాగంగా పరవాడకు చెందిన బండారు రామారావు మరియు అతని భార్య బండారు లక్ష్మి ఎటువంటి అనుమతి లేకుండా చిట్స్ పేరుతో ప్రజల నుండి భారీగా డబ్బులు సేకరించి మోసం చేసినట్లు నిర్ధారణ అవ్వడంతో విశ్వసనీయ సమాచారం మేరకు వారు విజయనగరం ప్రాంతంలో ఉండగా మంగళవారం రాత్రి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటివరకు 36 మంది బాధితులను పోలీస్ శాఖ వారు గుర్తించగా సుమారు రెండు,మూడు కోట్లు వరకు మోసం జరిగినట్లు అంచనా వేశారు ఇంకా పలువురు బాధితులు ముందుకు వస్తుండగా వారి వివరాలు సేకరిస్తున్నారు. నిందితుల వద్ద నుండి బ్యాంక్ చెక్ బుక్స్, మొబైల్ ఫోన్‌తో పాటు చిట్స్ వివరాలు నమోదు చేసిన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకునేందుకు పిటిషన్ దాఖలు చేసారు. అలాగే నిందితుల స్థిర, చర ఆస్తులు, బ్యాంక్ లావాదేవీలు, డిజిటల్ ట్రాన్సాక్షన్లు మరియు ఇతర ఆర్థిక వివరాలను పరిశీలిస్తూ, మోసంలో ఇతరుల పాత్ర ఉందేమో అనేది కూడా దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం నిందితులను పోలీస్ శాఖ అధికారులు విశాఖపట్నం ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి , స్పెషల్ జడ్జి ఎదుట హాజరు పరచగా నిందితులిద్దరికీ 14 రోజుల రిమాండ్ విధించారు వారిని విశాఖపట్నం సెంట్రల్ జైలు కు తరలించారని పోలీస్ శాఖ అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు ప్రజలు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేని చిట్ ఫండ్ లేదా డిపాజిట్ పథకాలలో డబ్బులు పెట్టరాదని అలాంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# మదనాపురంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సుడిగాలి పర్యటన



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సుడిగాలి పర్యటన జరిపారు.

ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ బుచ్చన్న, సయ్యద్, తపాలా పద్మ ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండ్ల యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో లో వోల్టేజ్ సమస్య నివారణకు 100 కే విల 4 ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే సీసీ రోడ్లను కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హమాలీల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆరోపణ
- మదనాపురం మార్కెట్ యార్డులో హమాలీ సంఘం విశ్రాంతి భవనం ప్రారంభం



జయభేరి, దేవరకద్ర :

గతంలో అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రభుత్వం హమాలీల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. నిరంతరం చమటోడ్చే హమాలీల కష్టాలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరమన్నాను. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.9 లక్షల నిధులతో నిర్మించిన హమాలీ సంఘం విశ్రాంతి భవనాన్ని బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అలాగే రూ. 30 లక్షల నిధులతో ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గోదాం భవన నిర్మాణానికి కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురైన హమాలీలు పడే కష్టాన్ని గుర్తించి నేడు హమాలీలు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా వారి విశ్రాంతి భవనాన్ని ప్రారంభించుకున్నామన్నారు. అనంతరం పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లల వివరాలను రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయడానికి, పౌష్టికాహార పర్యవేక్షణను మెరుగుపరచడానికి వీలుగా అంగన్‌వాడీ వర్కర్లకు ఆధునిక 5G స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ , వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బసంతాపురం గ్రామంలో ఐ.కె.పి సెంటర్ ప్రారంభం

జయభేరి, రాజపేట :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని బసంతాపురం గ్రామంలో నూతనంగా ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయించినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బసంతపురం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో బసంతపురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం లేనందువలన రైతులు తమ పండించిన దాన్యమును ఇతర గ్రామాలకు తీసుకెళ్లి అమ్ముకోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, అలాగే కొంతమంది ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవడంతో రైతులు మోసపోవడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయించారు.

# అందరికీ ఒకే నిబంధనలు వర్తింపజేయాలి

- ఆర్టిజన్ కార్మికుల శ్రమ దోపిడి
- డీఈ కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు నిరవధిక సమ్మె

**జయభేరి, కొండమల్లేపల్లి :**




ఒకే సంస్థలో పని చేస్తున్న వారందరికీ ఒకే రకమైన సర్వీస్ నిబంధనలు వర్తింపజేయాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్, ఆన్మ్యాన్డ్, స్పాట్ బిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి హతిరాంనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని డీఈ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్టిజన్ల కన్వర్షనపై ఎనిమిదేళ్లుగా కొట్లాడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పేద ఉద్యోగులైన ఆర్టిజన్, అనామ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్, బిల్ కలెక్టర్ల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి నాటి సీఎల్పీ నేత మల్లు భట్టివిమార్క అదిలాబాద్ నుంచి ప్రారంభించిన పీపుల్స్మార్చ్ పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేస్తామనిన, ఆన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లవుతున్నా హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఆర్టిజన్లను రెగ్యూలర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలదేనన్నారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైన ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని, అనామ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఏపిఎస్ఈబీ నిబంధనలు అమలు చేయడంతో పాటు గృహజ్యోతి పథకం ద్వారా బిల్లింగ్ కార్మికులను ఆదుకోవాలని, పీస్ రేట్ కార్మికులకు 30 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లను విద్యార్హత ఆధారంగా రెగ్యూలర్ చేయాలని, కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీవీఏఈజేఏసీ జిల్లా జాయింట్ కన్వీనర్ దాసరి యాదయ్య. రమేష్ రెడ్డి, పగిళ్ల యాదయ్య, పతంగి శంకర్, రమావత్ పుల్య, తిరుపతి కుమార్, సర్వర్ హుస్సేన్, జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మన్యంకొండలో ఘనంగా ఆరాధన మహోత్సవం

**జయభేరి, దేవరకద్ర :**

మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ రాజ శ్రీ మద్దాత్రేయ రామదూతా శ్రీ లక్ష్మీనరసింహ యోగానంద సద్గురు స్వామి వారి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామి వారి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా స్వామివారి ఆరాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి పాదుక సేవ కార్యక్రమాన్ని హనుమద్దాసుల మండపంలో నిర్వహించారు. అలాగే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను సంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నర్సింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురోహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శుభకార్యాలకు హాజరైన ప్రశాంత్ రెడ్డి

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి (కేపిఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు కార్యక్రమం నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## బంజారా లేక్ కబ్జాకు గురి అవుతుందని ఎమ్మెల్యే ఫిర్యాదు

- చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యటించిన హైడ్రా కమీషనర్ రంగనాధ్

**జయభేరి, హైదరాబాద్ :**

బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 లోని బంజారా హోటల్ పక్కన ఉన్న చెరువు కబ్జా కు గురి అవ్వుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానికులు ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ రంగనాధ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ లు చెరువు పరిసర ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రా కమీషనర్ రంగనాధ్ మాట్లాడుతూ బంజారా లేక్ గా ప్రసిద్ధి గాంచిన ఈ చెరువు పూర్తిగా కలుషితం అవడమే కాకుండా కబ్జాలకు గురివుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం, కాలనీ వాసులు ఫిర్యాదు చేశారన్నారు.ఈ చెరువు గతంలో నలభై ఏళ్ల క్రితం స్వచ్ఛమైన నీటితో ఉండేదని, ప్రస్తుతం దుర్గంధంతో అత్యంత దయనీయస్థితిలో ఉందన్నారు.ఈ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో పలు భవనాలు నిర్మాణం అయ్యాయని తెలిపారు.చెరువు పక్కన ఉన్న ఆలయంలో పండగలు జరుపుకునే పరిస్థితి లేదని, ఎఫ్ టి ఎల్ పరిధిలో రోడ్డు వేసి అన్యాక్రాంతం చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు.వీరి ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేసిన పిదప తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ మంచి నీటితో పలు కాలనీ వాసులు ఈ చెరువు నీటిని గతంలో వాడుకునే వారని,ఇదే చెరువులో బతుకమ్మ, వినాయక నిమజ్జనాలు కూడా జరిగేవని, చుట్టు ప్రక్కన ఉన్న అన్ని కమర్షియల్ భవనాల సీవరేజ్ పైపుల నుండి కలుషిత జలాలు ఈ చెరువులో చేరడం వలన దుర్గంధ భరితంగా మారిందన్నారు.ఇలానే నగరంలో మరి కొన్ని చెరువులు, స్థలాలు కబ్జాకు గురి అయిన వాటి గురించి హైడ్రాకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ చెరువు కబ్జా విషయమై ఫిర్యాదు చేసిన తక్షణమే స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాధ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## లంకెలపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం లంకెలపాలెం సమీపంలోని పీబీఎల్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్ళితే అనంతపల్లి నివాసి పి. రమేష్, అనకాపల్లిలో సెల్ పాయింట్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం సాయంత్రం గాజువాకలోని తన బంధువుల ఇంటికి వెళ్లిన రమేష్, తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. తన అత్తగారైన ఎం. దేవితో కలిసి స్కూటీ (నెం. ఏపీ 31 బిక్యూ 1199) పై ప్రయాణిస్తుండగా, రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో లంకెలపాలెం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన ఒక గుర్తుతెలియని ట్రక్ లేదా వ్యాన్ వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం రమేష్ పైనుంచి వెళ్లడంతో ఆయనకు తీవ్ర తల గాయమైంది. హెల్మెట్ ధరించి ఉన్నప్పటికీ, గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో రమేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.స్కూటీ వెనుక కూర్చున్న ఎం. దేవికి చేతిపై గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## కర్రెగుట్టలు మావోయిస్టుల రహిత ప్రాంతం అభివృద్ధి భద్రతే లక్ష్యం

- డిజిపి శివధర్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**



ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ములుగు జిల్లాలోని కర్రెగుట్టల ప్రాంతం ఇప్పుడు మావోయిస్టుల ప్రభావం లేని ప్రశాంత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో పర్యటించిన ఆయన పామునూరు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.కర్రెగుట్టలపై మావోయిస్టుల ప్రభావం పూర్తిగా శూన్యమైందని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఉపాధి అవకాశాలను పెంచే దిశగా పామునూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి జీవనోపాధి కోసం ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పాలనలో పారదర్శకత మరియు వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 3,000 మంది పాల్గొన్న ఈ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే విలువైనది మరేదీ లేదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి వారి ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు. డిజిపి బి. శివధర్ రెడ్డి పామునూరులోని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ముఖాముఖి మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి మరియు ప్రాంతాన్ని మావోయిస్టు రహితంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్ మరియు సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి అనిల్ కుమార్, ఎస్ఐబి ఐజిపి సుమతి, సీఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ తదితరులు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగినిపై అత్యాచారం

**జయభేరి, సికింద్రాబాద్ :**



బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై అదే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి అత్యాచారం చేసిన ఘటన కలకలం రేపింది. కేరళకు చెందిన నసిముద్దీన్ తనపై అత్యాచారానికి పాల్పడ్డట్లు యువతి బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేరళ ప్రాంతానికి చెందిన నసీముద్దీన్, దమ్మైగూడకు చెందిన సల్మాన్ లు ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో ఇన్స్ట్రక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో అదే సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతి వాళ్లతో చదువుకుంటూ సోదర భావంతో ఉండేదని అన్నారు. నసీముద్దీన్ యువతితో సన్నిహితంగా మెలుగుతూ తన భార్య తనను మోసం చేసిందని ఆమెకు చెప్పే మానసికంగా లోపర్చుకొని ఆమెపై బలవంతంగా అత్యాచారం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. దమ్మాయిగూడలో ఉండే సల్మాన్ ఇంటికి సైతం వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు

## రామాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యండి



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం తిక్కవానిపాలెం గ్రామంలో రామాలయం లేకపోవడంతో గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని బుధవారం నాడు తిక్కవానిపాలెం గ్రామ ప్రతినిధులు చేపల మాసేను తదితరులు అనకాపల్లి ఎంపీ కార్యాలయంలో అనకాపల్లి ఎంపీ సి.యం. రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ కలిసి విషయం తెలియజేసారు.రామాలయం నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం సమర్పించారు.అదే విధంగా గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజురు చేయాలనీ తెలియజేసారు.

## వివాహ వేడుకల్లో హైకోర్టు న్యాయవాది



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మునగాల మధు కుమార్ సోదరుని వివాహానికి హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

## వనపర్తి పిఏసి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

- హాజరైన ఎంపీ.మల్లు రవి, మంత్రి వాకిటి శ్రీహరి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెఘా రెడ్డి




**జయభేరి, దేవరకద్ర :**

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పీఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమిభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (,జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందాలతో కవ్విస్తున్న కుర్ర భామ..



ఒక చిన్న కన్నుగీటే సన్నివేశంతో యావత్ భారతదేశాన్ని తనవైపు తిప్పుకుంది కేరళ కుట్టి ప్రియా ప్రకాశ్ వారియర్. ఇంకా చెప్పాలంటే కేవలం ఒక్క రాత్రిలోనే సెలబ్రిటీ హోదాను సొంతం చేసుకుందీ బ్యూటీ. 'ఒరు ఆదర్ లవ్' సినిమాలోని సెకన్ల వ్యవధిలో ఉన్న ఆ వీడియో అప్పట్లో నెట్టింట్లో సంచలనంగా మారింది. ఇక ఈ వీడియో వైరల్ అయిన తర్వాత ప్రియాకు సినిమా అవకాశాలు వరుసపెట్టి క్యూ కట్టాయి. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రియాకు ఆఫర్లు వెల్లువెత్తాయి. అయితే ప్రియా మాత్రం ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. నితిన్ హీరోగా తెరకెక్కిన 'చెక్' సినిమా చేసింది. చెక్ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. చెక్ సినిమా తర్వాత తిరిగి మలయాళంలో బిజీగా మారింది. తెలుగులో చాలా కాలం తర్వాత మెగా మల్టీస్టారర్ మూవీ బ్రో సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాంతో తెలుగులో ఈ అమ్మడు పెద్దగా కనిపించడం లేదు. ఇటీవల, ఆమె "గుడ్ బ్యాడ్ అగ్లీ" చిత్రంలో అజిత్ కుమార్‌తో కలిసి నటించింది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించింది. అలాగే బాలీవుడ్‌లో "త్రీ మంకీస్", "లవ్ హ్యాకర్స్", కన్నడ చిత్రం "విష్ణు ప్రియ" వంటి ప్రాజెక్టుల్లో నటించింది. ఇక ఈ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన క్రేజీ ఫోటోషూట్‌లు, డ్యాన్స్ వీడియోలతో అభిమానులను అలరిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# అందరి ఊహలకు మించి రాకా

అల్లు అర్జున్‌అట్లీ సినిమా మొదలై ఏడాదికావొస్తున్నది. అరవైశాతానికిపైగా షూటింగ్ కూడా పూర్తయింది. కానీ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ విషయంలో మేకర్స్ చాలా గోప్యంగా ఉన్నారు. ఎట్టకేలకు ఉత్కంఠకు తెరదించుతూ బుధవారం అల్లు అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకొని షాకింగ్ లుక్‌తో కూడిన టైటిల్‌ను రివీల్ చేశారు. ఈ భారీ పాన్ ఇండియా చిత్రానికి 'రాకా' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు చిత్రబృందం పేర్కొన్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ గంటల వ్యవధిలోనే సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. గుండుతో కనిపిస్తూ మనిషి, మృగాన్ని పోలిన లుక్‌లో బన్నీ అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. రాక్షసుడు, రాకాస అనే అర్థాన్ని స్ఫురించేలా ఈ టైటిల్‌ను ఖరారు చేశారని సోషల్‌మీడియాలో చర్చ నడుస్తున్నది. 'రాకా' అంటే పౌర్ణమి అనే అర్థంలో కూడా కొందరు టైటిల్‌పై విశ్లేషణ చేస్తున్నారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. అందులో ఒకటి నెగెటివ్ షేడ్స్‌తో ఉంటుందని తెలిసింది. తాజా ఫస్ట్ లుక్ నెగెటివ్ షేడ్ క్యారెక్టర్‌కు సంబంధించినదని, మరో పాత్ర తాలూకు లుక్‌ను త్వరలో రివీల్ చేస్తారని అంటున్నారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఉద్దేశించి 'ఇది కేవలం ఆరంభం మాత్రమే'..'మీ అందరి ఊహలకు మించి ఈ సినిమా ఉంటుంది. మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి' అంటూ చిత్రబృందం పెట్టిన క్యాప్షన్స్ అందరిని ఆకర్షిస్తున్నాయి. హాలీవుడ్‌కు దీటైన విజువల్ ఎఫెక్ట్స్‌తో, భారీ సాంకేతిక హంగులతో వెండితెరపై ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తూ దర్శకుడు అట్లీ ఈ సినిమాకు రూపకల్పన చేస్తున్నారని మేకర్స్ అంటున్నారు. పునర్జన్మల నేపథ్యంలో సాగే సైన్స్ ఫిక్షన్ కథ ఇదని, భారతీయ పురాణాల ప్రస్తావన కూడా ఉంటుందని సమాచారం. దీపికా పడుకోన్ ఈ సినిమాలో కథానాయిక. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రూమర్స్‌కు చెక్!



ఎన్టీఆర్ తాజా చిత్రం 'డ్రాగన్' షూటింగ్ నిలిచిపోయిందని, దర్శకుడు ప్రశాంత్‌నీల్‌తో మేకర్స్‌కు సృజనాత్మక విభేదాలు తలెత్తాయని సోషల్‌మీడియాలో వస్తున్న రూమర్స్‌పై చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందించింది. ముందస్తు అనుకున్న షెడ్యూల్ ప్రకారమే షూటింగ్ జరుగుతున్నదని, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేసింది. 'బయట ప్రచారమవుతున్న వదంతుల్లో ఎలాంటి వాస్తవం లేదు. షెడ్యూల్స్ మధ్య కాస్త విరామం తీసుకోవడం సాధారణంగా జరిగేదే. దయచేసి ప్రేక్షకులు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దని కోరుతున్నాం' అంటూ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ ఖాతా ద్వారా స్పందించింది. ఈ ప్రకటనతో 'డ్రాగన్'పై గత కొంతకాలంగా వస్తున్న రూమర్స్‌కు చెక్‌పడ్డట్లయింది. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని సమాచారం. జూన్ 25న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనిల్ కపూర్, టోవినో థామస్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

# 'ది ప్యారడైజ్' ఫస్ట్ సింగిల్ సంచలనం..



నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న మాస్ పీరియడ్ డ్రామా 'ది ప్యారడైజ్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా విడుదలైన మొదటి సింగిల్ 'ఆయా షేర్' సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఈ పాట విడుదలైన కొద్ది రోజుల్లోనే 100 మిలియన్ వ్యూస్ మార్క్‌ను దాటి అరుదైన రికార్డు సృష్టించింది. సినిమా విడుదలకు ముందే ఈ స్థాయి వ్యూస్ సాధించడం విశేషం. ముఖ్యంగా నాని కెరీర్‌లోనే సినిమా రిలీజ్ కాకముందే 100 మిలియన్ వ్యూస్ దాటిన తొలి పాటగా 'ఆయా షేర్' నిలిచింది. ఇంకా ఒక విశేషం ఏమిటంటే, అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న ట్రాక్‌లలో ఇది ఒకటిగా నిలవడం. దీంతో ఈ పాట మ్యూజిక్ చార్ట్‌లను షేక్ చేస్తోంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన మాస్ బీట్స్ ఈ పాటకు ప్రధాన బలం కాగా, నాని ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ పాటలోని హుక్ స్టెప్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో అభిమానులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ స్టెప్‌ను రీక్రియేట్ చేస్తూ వీడియోలు షేర్ చేస్తున్నారు. దీంతో 'ఆయా షేర్' మరింత వైరల్ అవుతోంది. ఈ పాటను భారీ సెట్‌లో, స్లమ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో రిచ్‌గా చిత్రీకరించారు. విజువల్స్‌లో నాని రగ్గడ్ లుక్, హై ఎనర్జీ బీట్స్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతూ మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇక 'ది ప్యారడైజ్' చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో హైప్ పెరిగిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో అన్న ఆసక్తి సినీ ప్రియుల్లో నెలకొంది. 'ఆయా షేర్' సాంగ్ సక్సెస్‌తో 'ది ప్యారడైజ్'పై అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్‌కు ముందే రికార్డులు సృష్టిస్తున్న ఈ సినిమా, విడుదలైన తర్వాత కూడా అదే జోరు కొనసాగిస్తుందా అనేది చూడాలి.

# ఏడాదికే ప్రియుడికి బ్రేకప్..



తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తుంది. సన్యా మల్హోత్రా తన ప్రియుడు రిషబ్ రిఖిరామ్ శర్మతో బ్రేకప్ చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా వీరిద్దరు ఇన్ స్టాలో ఒకరినొకరు అన్ ఫాలో చేసుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. ఏడాది కాలంగా సన్యా మల్హోత్రా ప్రముఖ సితార్ ప్లేయర్ రిషబ్ రిఖిరామ్ తో ప్రేమలో ఉన్నారు. చాలా సార్లు ఈ జంట పలు వేడుకలలో కలిసి సందడి చేసింది. అయితే రిలేషన్ షిప్, బ్రేకప్ గురించి వీరిద్దరు స్పందించలేదు. కానీ ఇద్దరు సంవత్సర కాలంలోనే తమ బంధానికి ముగింపు పలికారు. ఇందుకు కారణం... రిషబ్ మరొకరితో డేటింగ్ లో ఉన్నట్లు అని తెలుస్తోంది. అందుకే సన్య అతడికి బ్రేకప్ చెప్పినట్లు సమాచారం. గతంలోనూ సన్యాకు బ్రేకప్ జరిగినట్లు తెలిపింది. నాలుగేళ్ల ప్రేమాయణం తర్వాత బ్రేకప్ జరిగిందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సన్యా మల్హోత్రా సినిమాలతో బిజీగా ఉంటుంది. మరోవైపు రిషబ్ రిఖిరామ్ విషయానికి వస్తే... అతడు రిఖిరామ్ కుటుంబానికి చెందిన వ్యక్తి. ప్రముఖ సితార్ ప్లేయర్. అలాగే స్వరకర్త. పురాణ సితార్ వాద్యకారుల కోసం వాయిద్యాలను రూపొందించడంలో ప్రసిద్ధి చెందారు. ఇదివరకే 2024 వేసవి ఒలింపిక్స్ ముగింపు వేడుకలో తన ప్రదర్శనతో భారతీయ అథ్లెట్లను అలరించాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**